విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి



న్యూఢిల్లీ,మే28 : మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఓ పోస్టు పెట్టారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 134 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శుక్రవారం 29 మే 2026 • పేజీలు : 8 • వెల 2/-

# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

- ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి
- యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు
- మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్

**అమరావతి,మే 28 చట్టం న్యూస్ :** మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే

మిగతా 2వ పేజీలో..



## సాగునీటి ప్రాజెక్టులకు టిడిపి పెద్దపీట

- ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు సాగునీటికి ప్రాధాన్యం
- నదుల అనుసంధానంపై మహానాడులో నిమ్మల వెల్లడి



**అమరావతి,మే28 చట్టం న్యూస్ :** సాగునీటి ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు దూరదృష్టి అమోఘమని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. నీటిపారుదల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వాలే పునాది వేశాయని పేర్కొన్నారు. జలం ఉన్న చోటే నాగరికత అభివృద్ధి చెందిందని తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన మహానాడులో 'నీటిపారుదల

మిగతా 2వ పేజీలో..

## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

- పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలకు శ్రీకారం
- 11లక్షల మంది మహానాడు కోసం రిజిస్టర్ చేశారు
- మహానాడులో ఇష్టాగోష్టిగా మాట్లాడిన లోకేశ్



**అమరావతి,మే28 చట్టం న్యూస్ :** 11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్ విసిరానని లోకేశ్ గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీపై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను తవ్వి తీయించారన్నారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం వాళు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. తాను వైఎస్ జగన్ కాదని.. ఆయన లాగా తన వద్ద గొడ్డలి లేదంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎంను ఉద్దేశించి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## పెట్రో ధరలతో సామాన్యులపై భారం

### రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి లెఫ్ట్ సిద్ధం

**జూన్1 నుంచి 7 వరకు ప్రజాచైతన్య కార్యక్రమం**



**విజయవాడ,మే28 చట్టం న్యూస్ :** క్రమంగా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్, సీఎన్‌జీ ధరలు.. సామాన్యులకు భారంగా మారుతున్నాయి.. దీనితో అన్ని వస్తువులపై వీటి ప్రభావం పడుతోంది.. విజయవాడలో వామపక్ష పార్టీలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టాయి. సామాన్య ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ పలు దశల్లో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. లెఫ్ట్ పార్టీల ప్రెస్ మీట్‌లో మీడియాతో మాట్లాడిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు.. రోజురోజుకీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతుం డటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని

మిగతా 2వ పేజీలో..

## పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్తతలు


### అమెరికా దాడులకు ప్రతీకార దాడులు



టెహ్రాన్,మే28 **చట్టం న్యూస్ :** పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. అమెరికా– ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హర్మూజ్ సమీపంలో అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. అగ్రరాజ్య సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఇది జరిగిన కాసేపటికే బందర్ అబ్బాస్ పోర్టు వద్ద కూడా పలుమార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడులను ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ దురాక్రమణ చర్యగా అభివర్ణించింది. అమెరికా పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని ఇరాన్ ఆరోపించింది. ఇలాంటి దురాక్రమణలు కొనసాగితే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంతేగాక, తాజా దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లను తాము లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. కానీ, అది ఎక్కడి స్థావరం అనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే తమ గగనతలంపైకి క్షిపణులు, డ్రోన్‌లు దూసుకొచ్చాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. వాటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు

## ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా

- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత
- అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన
- జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి



**బెంగళూరు,మే28 చట్టం న్యూస్ :** కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్ధరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం

మిగతా 2వ పేజీలో..

## మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, బూతునాడు

- టీడీపీని చెప్పల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ
- తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- తెలుగుదేశంపై మాజీమంత్రి రోజా ఘాటు విమర్శలు

**తిరుపతి,మే28 చట్టం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ, మహానాడుపై మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు .. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆమె.. టీడీపీ, సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.. టీడీపీ నిర్వహిస్తున్న మహానాడును లక్ష్యంగా చేసుకుని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఒక 'బోగస్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించిన రోజా, ఆ పార్టీకి కోటి మంది సభ్యులు ఉన్నారని చెప్పుకుంటున్నప్పటికీ మహానాడును చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఉత్సాహం కనిపించడం లేదన్నారు. మహానాడు అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అందుకే రికార్డ్ డ్యాన్సులు వేసి పార్టీ క్యాడర్‌ను కూర్చోబెడుతున్నారని అంటూ ఎద్దేవా చేశారు. మహానాడును ఉద్దేశించి 'ఇది మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, భూతునాడు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ హామీల గురించి ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పకుండా తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇక, చంద్రబాబు.. హెరిటేజ్ ఆస్తుల్లో తన తల్లి, చెల్లికి ఎంత ఆస్తులు ఇచ్చారో చెప్పగలరా అని రోజా ప్రశ్నించారు. వాళ్లు ఎక్కడ ఉన్నారో కూడా ప్రజలకు తెలియదు. తల్లికి, చెల్లికి సహాయం చేసినట్టు ఒక్క ఫోటో అయినా చూపించగలరా అని విమర్శించారు. ఈ దేశంలో జగన్ తన చెల్లికి ఇచ్చినంత ఆస్తులు మరెవ్వరూ ఇవ్వలేదని రోజా వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుపై కూడా రోజా స్పందించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వివేకా హత్య జరిగిందని గుర్తుచేస్తూ, అప్పట్లో నిందితులను ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. వివేకా కేసులో నిందితుడైన దస్తగిరికి టీడీపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు. చంద్రబాబు కేసులు వాదించే లాయరే ప్రస్తుతం దస్తగిరికి లాయర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీని చెప్పుల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ అంటూ రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారని, వెన్నుపోటు పొడిచారని, ఆయన పార్టీని దొంగతనంగా లాక్కున్నారని ఆరోపించారు. పెద్ద ఎన్టీఆర్‌కు




మిగతా 2వ పేజీలో..

# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం



**మొదటి పేజి తరువాయి..**

ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేందప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు.ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే

ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# సాగునీటి ప్రాజెక్టులకు టిడిపి పెద్దపీట

**మొదటి పేజి తరువాయి..**

అభివృద్ధి – నదుల అనుసంధానం'పై మంత్రి నిమ్మల మాట్లాడారు. పల్లెల నుంచి పట్టణాల నుంచి.. మహానగరాలుగా అభివృద్ధి చెందిన పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. ఈ సత్యాన్ని గ్రహించే.. అనాడు మాజీ సీఎం ఎన్టీఆర్ దగ్గర నుంచి.. నేటి చంద్రబాబు వరకు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ గురించి మాట్లాడాల్సి వస్తే.. తెలుగుదేశం పార్టీకి ముందు.. ఆ తర్వాత అనే విధంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రూ.18 వేల కోట్ల అప్పులు మిగిల్చారని మండిపడ్డారు. హంద్రీనీవా రాయలసీమ జీవనాడి అని.. అలాంటి హంద్రీనీవా గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫేజ్?1ను పూర్తి చేసి.. 727 కిలోమీటర్లకు సీఎం చంద్రబాబు కృష్ణ జలాలను తీసుకువెళ్లారని ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదభరితంగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తే.. గొడ్డలిపార్టీ కనీసం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. 2024లో తుంగభద్ర ప్రాజెక్టులోని 19వ గేటు కొట్టుకుపోతే కర్ణాటక ప్రభుత్వం కూడా ఏం చేయలేక పోయిందని చెప్పారు. సీఎం చంద్రబాబు అప్పటికప్పుడు జలాశయాల ఇంజినీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడుకి ఫోన్ చేశారని వివరించారు. వరద కొనసాగుతుండగానే గేటు పునర్నిర్మాణం చేసి 80 టీసీఎంల నీటిని సముద్రం పాలు కాకుండా చూశారని అన్నారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకుంటున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అదే రాయలసీమకు ఎందుకు గొడ్డలి పోటు వేశారో సమాధానం చెప్పాలని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.

# మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, బూతునాడు

**మొదటి పేజి తరువాయి..**

చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు. చిన్న ఎన్టీఆర్‌కు లోకేష్ వెన్నుపోటు పొడవలేదా? అంటూ ప్రశ్నించారు. అలాగే పవన్ కల్యాణ్ తల్లిని తిట్టించింది కూడా లోకేష్ కాదా అని ప్రశ్నించారు. మరోవైపు.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని లోకేష్ చెబుతున్నారని, అయితే అది కేవలం డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమేనని రోజా విమర్శించారు. టీడీపీకి నిజంగా దమ్ముంటే మహానాడులో 33 శాతం మహిళా రిజర్వేషన్‌పై తీర్మానం చేయాలి. బీజేపీ మహిళా బిల్లును అమలు చేయకపోతే ప్రభుత్వాన్ని కూలదోస్తామని చెప్పగలరా?' అని ఆమె సవాల్ విసిరారు. జగన్ ఇప్పటికే 2023 అసెంబ్లీలో మహిళా బిల్లుపై తీర్మానం చేశారని, స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఎప్పుడో ప్రకటించారని రోజా తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి టీడీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని రోజా ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ ధరలను చంద్రబాబు అడ్డదిడ్డంగా పెంచుతున్నారని విమర్శించారు. పేదలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చెప్పే చంద్రబాబు, తన కుటుంబంలో మాత్రం ఒక్కో పిల్లవాడినే కనారని ఎద్దేవా చేశారు. లోకేష్‌పై కూడా రోజా తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, 'జూమ్ మీటింగ్‌లో కొడాలి నాని, వల్లభనేని వంశీ వస్తే భయపడి పారిపోయిన వ్యక్తి లోకేష్' అని విమర్శించారు. అలాగే జగన్ పీఏ కేఎన్‌ఆర్‌ను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ, వైసీపీ నేతలపై కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయని రోజా మండిపడ్డారు.

# ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి

**మొదటి పేజి తరువాయి..**

నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

# వృత్తిపై అవగాహన సదస్సు..!





**కర్నూలు, చట్టం న్యూస్ (28 మే 2026):** కర్నూలుజిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మరియు కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రుడు ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఏర్పాటుచేసిన సెమినార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఏ. హరిహరనాథ శర్మ హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్ట్ లలో డిజిటల్ ఫైలింగ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల విచారణ వేగ వంతం చేయవచ్చు నని తెలిపారు. అలాగే లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం, రాజీ ద్వారా కేసులు త్వరగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతి కేసు కు టైం లైన్ ఏర్పాటు చేసుకొని త్వరగా కేసులను పూర్తి చేయాలని కోరారు. న్యాయవాది కోర్టులో చట్టం ప్రకారం ఏది సరైనదో క్లైయింట్లకు వివరించాలన్నారు. నిజాన్ని వెలికి తీయడంలో కోర్టుకు సహకరించాలని తెలిపారు. పేదలకు, సమాజానికి సంబంధించిన కేసులను ఉచితంగా వాదించాలని కోరారు.సకాలంలో న్యాయం అందాలంటే న్యాయవాదులు సాంకేతకను అందిపుచ్చుకోవాలని కోరారు. న్యాయవాద వృత్తిలో రాణించాలనుకునే వారికి అనేక రకాల ఉపాధి కల్పనలు కలవని తెలిపారు. అనంతరం జూనియర్ న్యాయవాదులు అడిగిన సమస్యలకు పరిష్కార మార్గాలను తెలియజేశారు. కర్నూలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు జడ్జిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి,బి. లీలా వెంకట శేషాద్రి, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రుడు, జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి మహేశ్వర రెడ్డి , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివ రామ చంద్ర రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచన, సీనియర్ న్యాయ వాదులు, జూనియర్ న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా

**మొదటి పేజి తరువాయి..**

డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య దిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

# పెట్రో ధరలతో సామాన్యులపై భారం

**మొదటి పేజి తరువాయి..**

అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న అధిక పన్నుల వల్లే ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయని విమర్శించారు. ఇంధన ధరల పెరుగుదలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూన్ 1 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వామపక్ష నేతలు వెల్లడించారు. అనంతరం జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంగా పాసర్లపూడిలోని కేజీ బేసిన్ ప్రాంతాన్ని కూడా సందర్శించనున్నట్లు పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు రోజూ పెట్టుబడులు, కంపెనీలు, ఉద్యోగాల పేరుతో ప్రకటనలు చేస్తూ హడావిడి చేస్తున్నారని, కానీ ధరల పెరుగుదల వల్ల ఎంత మంది ఉపాధి కోల్పోయారో లెక్కలు చెప్పాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ధరలు తగ్గించకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు పొదుపు చర్యల పేరుతో ప్రభుత్వం ప్రచారం చేస్తోందని ఆరోపించారు. పొదుపు చర్యలను ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబులే పాటించడం లేదని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేసిన వామపక్ష నేతలు, ఇప్పుడు ఎందుకు ఆ హామీలను అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించిన టీడీపీ నేతలు, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు తగ్గించకపోవడం ఏమిటని నిలదీశారు. అంతే కాదు.. పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులను తక్షణమే తగ్గించాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. అలాగే మహానాడులోనే ఇంధన ధరల తగ్గింపుపై తీర్మానం చేయాలని కోరాయి.. కేజీ బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే వనరుల్లో 50 శాతం రాష్ట్ర ప్రజల అవసరాలకు వినియోగించేలా ప్రకటన చేయాలని డిమాండ్ చేశాయి. అలాగే కమర్షియల్ గ్యాస్ ధరలను పాత ధరలకే అందించాలని ప్రభుత్వాన్ని కోరాయి. ఇంధన ధరల పెరుగుదలతో సామాన్యులు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని, వెంటనే కేంద్రం మరియు రాష్ట్రం ప్రజలకు ఊరట కలిగించే చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీలు స్పష్టం చేశాయి.

## జూరాల నుండి కొత్తపల్లి రోడ్డు మూసివేత

- **గద్వాల వెళ్లే ప్రయాణికులు డ్యామ్ మీదగా వెళ్లాలని ఎస్సై జయన్న విజ్ఞప్తి.**
- **జూరాల లోయర్ పవర్ ప్లాంట్ నుండి దిగువకు నీరు విడుదల**
- **గద్వాల వెళ్లే ప్రయాణికులు నిబంధనలు పాటించాలి.**



**ఆత్మకూర్ 28 మే 2026 ( చట్టం న్యూస్ ) :** మండల పరిధిలోని జూరాల డ్యామ్ వద్ద లోయర్ పవర్ ప్లాంట్ నుండి దిగువకు నీటిని విడుదల చేయుచున్న సందర్భంగా జూరాల కొత్తపల్లి కొత్త బ్రిడ్జి మీదుగా గద్వాల వెళ్ళుటకు రోడ్డు మూసి వేయడం జరిగిందని ఎస్ఐ జయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా గురువారం ఉదయం 10 గంటలకు నీటిని దిగకు విడుదల చేయుచున్న సందర్భంగా గద్వాల వెళ్లే వాహనదారులు డ్యామ్ మీదుగానే వెళ్లాలని ఆయన సూచించారు ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి డ్యాం మీదకి వెళ్లాలని సురక్షిత ప్రయాణం చేయాలని ఆయన కోరారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న**



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, మే 28, చట్టం న్యూస్,:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జూన్ 2,3 తేదీలలో కేసముద్రం మండల కేంద్రంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న పిలుపునిచ్చారు మే 28న మరిపెడ మండలం గుర్రప్ప తండా గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు అనంతరం రాజన్న మాట్లాడుతూ కనీస సౌకర్యాలు మంచినీరు టెంటు పనిముట్లు ప్రాథమిక కిట్టు ఎండ వేడిమికి ఓఆర్ఎస్ పాకిట్లు కూలీల కు అందించాలని డిమాండ్ చేశారు మరిపెడ మండలంలో పెండింగ్ లో ఉన్న ఉపాధి డబ్బులను తక్షణమే చెల్లించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం మరిపెడ మండల ఉపాధ్యక్షులు పోలేపాక గణేష్ ఉపాధి కార్మికులు కళావ రాములు గుగులోతు వీరన్న బానోతు వెంకటయ్య శాంత ఆమ్లా సుగుణ రమేష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక డంప్ లను నిల్వచేసిన వ్యక్తుల అరెస్ట్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 28,( చట్టం బ్యూరో) :** కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో అక్రమంగా ఇసుక నిల్వ చేసిన డంపు ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఇసుక డంపు కనిపించగా, సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు కిసాన్ నగర్ కరీంనగర్ కు చెందిన నీరుకుళ్ళ అనిల్ మరియు మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన వడ్లూరి మల్లేష్ గుర్తించారు. విచారణలో నిందితులు మానేరు వాగు నుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తవ్వి, పై పేర్కొన్న ప్రదేశంలో నిల్వ ఉంచి కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని, అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేసి పంచనామా నిర్వహించి, నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు తరలించడమైనది అని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సువీన్ యాదవ్

- బోయినిపల్లి నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఘనంగా అభినందించిన ప్రభుత్వ విప్ ;
- నివాసంలో ఆత్మీయ స్వాగతం.. సువీన్ యాదవ్ తో పాటు హాజరైన కాంగ్రెస్ నాయకులు ;



**బోయిన్ పల్లి మండలం/మే 28,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఈరోజు వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవనీయులు శ్రీ ఆది శ్రీనివాస్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సువీన్ యాదవ్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విప్ ఆది శ్రీనివాస్ గారు సువీన్ యాదవ్‌కు ఆత్మీయంగా కరచాలనం చేస్తూ అభినందనలు తెలియజేశారు. అనంతరం శాలువ కప్పి సత్కరించారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన నూతన అధ్యక్షుడికి దిశానిర్దేశం చేశారు.

**కుటుంబ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న విప్:**
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సువీన్ యాదవ్ కుటుంబంతో తమకు దశాబ్దాలుగా ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా మల్లేష్ యాదవ్‌తో ఉన్న సడలని బంధాన్ని, నాటి రాజకీయ, వ్యక్తిగత ప్రయాణాన్ని గుర్తుచేసారు. పార్టీ కోసం, ప్రజా సేవ కోసం ఆ కుటుంబం చేసిన కృషిని కొనియాడారు. ఆనాటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, అదే నిబద్ధతతో సువీన్ యాదవ్ కూడా ప్రజల్లో ఉంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
ఈ మర్యాదపూర్వక సమావేశంలో బోయినిపల్లి మండల పరిధిలోని పలువురు ముఖ్య ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా తడగొండ గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్, మైనారిటీ నాయకులు మహమ్మద్ హుస్సేన్, ఇటీవల నూతనంగా ఎంపికైన ఆత్మ (ఊహీ) కమిటీ మెంబర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రజినీకాంత్ తదితరులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారిని కలిసి మండల పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.
భేటీ అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ గారి యువ నాయకత్వంలో బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో అత్యంత పటిష్టమైన శక్తిగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా తామంతా ఒకే తాటిపై నడుస్తూ అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
-------------

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరి చేయాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 28,( చట్టం బ్యూరో):** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం లక్షలాది పేద ప్రజలకు ఒక ఆశాకిరణంగా నిలువాలని . పేదలకు గౌరవప్రదమైన జీవితం ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్మించిన రాజకీయ ప్రయోజనకోసం మరుగున పడేయడం దురదృష్టకరం కోట్లది రూపాయల ప్రజాధనం నిర్మించిన ఇడ్లు నిరూపయోగంగా ఉండడం నిరుపేదలకు శాపంగా మారింది, నేడు అనేక ప్రాంతాల్లో ఖాళీగా ఉండటం చాలా బాధాకరం. కొన్ని చోట్ల పూర్తిగా నిర్మాణం పూర్తయి కూడా ప్రజలకు అందకుండా నిరుపయోగంగా ఉండిపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో సంరక్షణ లేక పాడైపోతున్నాయి. ఆసాంగిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి, ఇది కేవలం ప్రభుత్వ ఆస్తి వృథా కావడం మాత్రమే కాదు --- పేదల ఆశలు, కన్నీళ్లు, జీవితాల నిర్లక్ష్యం కూడా. ఈ రోజు కూడా వేలాది నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో కష్టాలు పడుతున్నాయి. వర్షం పడితే పైకప్పు కారే ఇళ్లు, విద్యుత్ లేని గుడిసెలు, భద్రత లేని నివాసాల్లో జీవిస్తున్నారు. అలాంటి అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం "ప్రజల ప్రభుత్వం" ఐన నిజంగా ప్రజల పక్షాన నిలవాలంటే, ముందుగా పేదల గృహ సమస్యను పరిష్కరించాలి. గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను రాజకీయ కోణంలో చూడకుండా, ప్రజల అవసరాల కోణంలో చూడాలి.
మా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరఫున ప్రభుత్వన్ని కోరుతున్నాము రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై వెంటనే సమగ్ర సర్వే నిర్వహించాలి. నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇళ్లను అర్హులైన పేదలకు పారదర్శకంగా కేటాయించాలి. రాజకీయ సిఫార్సులు, అవినీతి లేకుండా నిజమైన పేదలకే ప్రాధాన్యత ఇవ్వాలి. దళితులు, బీసీలు, గిరిజనులు, వికలాంగులు, ఒంటరి మహిళలు వంటి బలహీన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలి.

**పాడైపోతున్న ఇళ్లను వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పినట్లుగా – "సమాజంలోని చివరి మనిషికి న్యాయం జరిగితేనే నిజమైన అభివృద్ధి."
ఆ భావజాలంతోనే మేము ఈ డిమాండ్‌ను ప్రభుత్వానికి వినిపిస్తున్నాం.
ఇళ్లు కట్టడం గొప్ప విషయం. కానీ అవి నిజంగా పేదల జీవితాల్లో వెలుగు నింపినప్పుడే ఆ పథకానికి అర్థం ఉంటుంది. ఖాళీగా ఉన్న ఇళ్లు ఒక వైపు... ఇల్లు కోసం ఎదురుచూస్తున్న పేదలు మరోవైపు... ఈ పరిస్థితి సమాజానికి మంచిది కాదు. కాబట్టి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని మేము హృదయపూర్వకంగా కోరుతున్నాం. ఇది రాజకీయ విమర్శ కాదు... ఇది పేదల తరఫున సామాజిక విజ్ఞప్తి చేశారు.
--------------

## ఘనంగా నందమూరి తారక రామారావు 103వ జయంతి



**భూధాన్ పోచంపల్లి ; మే28 (చట్టం ప్రతినిధి) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలను గురువారం పట్టణ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు . ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం పార్లమెంటు కమిటీ మాజీ కార్యదర్శి భారత ఆంజనేయులు , టిడిపి సీనియర్ నాయకులు రామిడి జంగారెడ్డి , పట్టణ శాఖ అధ్యక్షులు కుక్కలు మహేష్ , నాత్రా రాజు , పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు బైరు లక్ష్మయ్య , భారత భూషణ్ వేముల వాసుదేవ్ , కుర్వేటి శీను, విడం విష్ణు , వల్లందాస్ బక్కయ్య , చిలువేరు గోవర్ధన్, మూసుకుంట్ల రామచంద్రం , దూలం ధనుంజయ, సీత నరసింహా , ఆకుల సత్యం , తాటి శ్రీనివాసు , బొమ్మ వెంకటేశం , తదితరులు పాల్గొన్నారు .

## బక్రీద్ సెలవు దినం అయినప్పటికి యదేచ్ఛంగా మట్టిని తరలించకపోతున్న కాంట్రాక్ట్, మట్టి మాఫియాలు ;



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 28,( చట్టం బ్యూరో):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం దుంద్రపల్లి, కో రెమ్,మధ్యలో చెరువులోని మట్టిని లారీలల్లో తోడేస్తూ తరలించకపోతున్న కూడా చూసి చూడనట్టు వ్య వరిస్తున్నటువంటి బోయిన్పల్లి మండల అధికార రెవిన్యూ యంత్రాంగం. మరి ఈరోజు జాతీయ సెలవు దినం బక్రీద్ అయినప్పటికీ ఇదే అదునుగా భావించి మట్టి మాఫియాలు చెలరేగిపోతూ ఊరి సంపద అయినటువంటి, ప్రకృతి సంపద అయినటువంటి మట్టిని తరలించి పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నా కూడా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని చెప్పి రైతాంగం పక్షాన, సిపిఎం పార్టీ పక్షాన భావించడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడి ప్రకృతి మట్టి వనరులను కాపాడాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురి జాల శ్రీధర్ రైతాంగం పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి జరుగుతుంది.

# అర్ధరాత్రి పోలీస్ కార్యాలయం ముందే దారుణం

- ఒంటరిగా వెళుతున్న యువతిపై ఐదుగురు నేపాలీల దాడి
- కేకలు వేయడంతో స్థానికులు వచ్చి ఐదుగురికి దేహశుద్ధి

హైదరాబాద్,మే28 :హైదరాబాద్ బషీర్ బాగ్‌లో ఒంటరిగా వెళు_న్న ఓ యువతి పట్ల కొందరు దుండగులుఅసభ్యంగా ప్రవర్తించారు. బుధవారం రాత్రి బషీర్ బాగ్ సీసీఎస్ కార్యాలయం ఎదురుగా ఈ దారుణం చోటుచేసుకుంది. రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న యువతిని చూసి... ఐదుగురు నేపాలీ యువకులు రెచ్చిపోయారు. నడిరోడ్డుపైనే ఆమె చేయి పట్టి లాగుతూ అసభ్యంగా ప్రవర్తించారు. ఈ ఊహించని పరిణామంతో తీవ్ర భయాందోళనకు గురైన ఆ యువతి.. ధైర్యం చేసి గట్టిగా కేకలు వేసింది. యువతి అరుపులు విన్న చుట్టుపక్కల ప్రజలు, స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. పారిపోవడానికి ప్రయత్నించిన ఆ ఐదుగురు నేపాలీలను చుట్టుముట్టి నిర్బంధించారు. నడిరోడ్డుపైనే వారికి స్థానికులు దేహశుద్ధి చేశారు. అనంతరం నిందితులను అబిడ్స్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో వీరంతా స్థానికంగా ఉండే ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్నట్లు తేలింది. నిందితులను సునీల్, ఉమేష్, లక్ష్మణ్, పురుషోత్తం, రామ్ గా గుర్తించారు. ఈ ఐదుగురిపై కేసు నమోదు చేసిన అబిడ్స్ పోలీసులు... దర్యాప్తును వేగవంతం చేశారు. నడిరోడ్డుపై, అది కూడా పోలీస్ కార్యాలయం ముందే ఇలాంటి ఘటన జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## బంగారు దుకాణం దారులు జాగ్రత్త



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 28 చట్టం ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో ఆగిరిపల్లి పోలీస్ శాఖ ఆగిరిపల్లి లోని జ్యులరి షాపులకు యజమానులకు తగు సూచనలు ఇచ్చారు. మంచి క్వాలిటీ కలిగిన కెమెరాలను షాపులు ముందు ఏర్పాటుచేసి రాత్రిపూట జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే రాత్రిపూట గస్తీ తిరిగే గూర్కాలకు కూడా మైకు ద్వారా సైరన్ మోగించాలని సూచించారు .జ్యులరి షాప్ లో యజమానులు తమ షాపులలోనే భద్రత కాకుండా బయట రోడ్డు మీద కూడా కెమెరాలు ఏర్పాటుచేయ్యలని వాటి ద్వారా నేర నియంత్రణ జరుగుతుందని ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు. గ్రామంలోని ప్రతి బంగారు షాపుకు వెళ్లి షాపు యజమానులకు తగు సూచనలు ఇచ్చారు

## సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

- ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి
- వేములవాడ రూరల్, బోయినిపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మే - 28,( చట్టం బ్యూరో ) :** రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.
గురువారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, బోయినిపల్లి మండల కేంద్రం, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు అధైర్యపడకుండా ధాన్యం సేకరిస్తామని భరోసా కల్పించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.



## ఘనంగా బక్రీద్ ఈద్ ఉల్ ఆదా పర్వదిన వేడుకలు



**భూదాన్ పోచంపల్లి: మే 28 (చట్టం ప్రతినిధి):** పట్టణ కేంద్రంలో గురువారం త్యాగానికి ప్రతీకైనా బక్రీద్ (ఈద్-ఉల్. ఆదా) పర్వదిన వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు నిర్వహించారు. మేకలను కుర్బానీ ( బలిధానం) ఇచ్చి పేద ముస్లింలకు పంచిపెట్టారు. కాగా చౌటుప్పల్ సిఐ రాములు, స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి ఈద్గాను సందర్శించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీదు ఇమామ్ ఖాసీఫ్ , మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, మహమ్మద్ షరీఫ్, సయ్యద్ సాధక్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఏజాస్, మహమ్మద్ అలీ పుల్లా, సయ్యద్ అజ్జు, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ రసూల్, ఉమర్, సయ్యద్ అబ్బాస్, నదీమ్, అన్వార్, జమీల్, అక్బర్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, మోహిన్, జబ్బార్, గాలిబ్, బాబా, అదనాన్, మోహిన్, లతీఫ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తో వృద్ధుడి మృతి

**బోయిన్ పల్లి మండలం / మే 28 ,(చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలం లోని బూరుగుపల్లి గ్రామంలో గౌడ కుటుంబానికి చెందిన పెరుమాండ్ల సంజయ్య 78 గత కొంత కాలంగా విపరీతమైన ఎండలకు తట్టు కోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.బుధవారం రోజున తీవ్ర అస్వస్థతకు గురి అయి రాత్రి 7 గంటలకు ఇంటి వద్ద మృతి చెందినట్లు పేర్కొన్నారు.



# హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత!

## ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం!

న్యూఢిల్లీ,మే28 : ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధి మరోసారి రణక్షేత్రంగా మారింది. ఇరాన్ సైనిక చర్యలను అడ్డుకునేందుకు మెరుపు దాడులు నిర్వహించింది అమెరికా. బుధవారం అర్ధరాత్రి అత్యంత కీలకమైన స్థావరాలపై డ్రోన్లతో విరుచుకుపడింది. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలో ని ఇరాన్ నియంత్రణ కేంద్రమే లక్ష్యంగా జరిగిన ఈ దాడులు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితిని మరింత పెంచుతూ అమెరికా సైన్యం ఇరాన్ భూభాగంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ ప్రయోగించిన నాలుగు వన్‌వే అటాక్ డ్రోన్లను అమెరికా సెంట్రల్ కమాండ్ దళాలు గాలిలోనే అడ్డుకుని ధ్వంసం చేశాయి. దీనికి కొనసాగింపుగా, ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నౌకాశ్రయ నగరం సమీపంలో ఉన్న ఒక గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై అమెరికా క్షిపణి దాడులు చేసింది. ఈ దాడుల వల్ల ఐదో డ్రోన్ ప్రయోగాన్ని అమెరికా అడ్డుకోగలిగింది. ఈ దాడులు కేవలం ఆత్మరక్షణ కోసం చేసినవని అమరికా స్పష్టం చేసింది. అమెరికా అధికారుల కథనం ప్రకారం బంద్ అబ్బాస్ సమీపంలోని ఆ కేంద్రం నుంచి అమెరికా నౌకలపై మరిన్ని డ్రోన్లను ప్రయోగించేందుకు ఇరాన్ సిద్ధమమవుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణించే వాణిజ్య నౌకలకు, అమెరికా సైనిక బలగాలకు ఈ కేంద్రం వల్ల తీవ్రమైన ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో ముందస్తు జాగ్రత్తగా ఈ డిఫెన్సివ్ స్ట్రైక్స్ నిర్వహించినట్టు వైట్ హౌస్ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో బందర్ అబ్బాస్ ప్రాంతంలో భారీ పేలుళ్లు జరిగాయి. అమెరికా క్షిపణులు ఇరాన్ సైనిక మౌలికసదుపాయాలను తాకగానే ప్రాంతంలోని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. కనీసం మూడు భారీ పేలుళ్లు జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు.



అమెరికా సెంట్రల్ కమాండ్ అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్ పూర్తి చేసిందని, దీని వల్ల డ్రోన్ల ముప్పు తొలగిపోయిందని ప్రకటించాయి. ఈ దాడులు జరుగుతున్న టైంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ఫ్రీఫాల్లో ఉందని, అక్కడ ద్రవ్యోల్బణం 250 శాతానికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత బలహీన స్థితిలో ఉందని, వారు శాంతి చర్చల కోసం తహతహలాడుతున్నారని ట్రంప్ అభిప్రాయపడ్డారు. చర్చల పేరుతో ఇరాన్ చేస్తున్న ప్రచారాన్ని ట్రంప్ ఖండించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను నియంత్రించేదుకు ఒమన్, ఇరాన్ మధ్య ఒప్పంద కుదిరిందన్న వార్తలను వైట్ హౌస్ తోసిపుచ్చింది. అటువంటి మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ఏదీ లేదని, అది కేవలం కల్పితమని స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి ఒక అంతర్జాతీయ జలమార్గమని, దానిపై ఏ ఒక్క దేశం నియంత్రణను అమెరికా అంగీకరించబోదని ట్రంప్ కచ్చితమైన హెచ్చరికలు జారీ చేశారు. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా బాధ్యత వహిస్తుంది. ఇక్కడ చిన్నపాటి ఉద్రిక్తత తలెత్తినా అది అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గత మూడు నెలలుగా కొసాగుతున్న ఈ ఘర్షణల వల్ల ఇప్పటికే ఇంధన ధరలు పెరిగాయి. ఈ ఘర్షణలు ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు నిత్యకృత్యమయ్యాయి. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ప్రస్తుతం నామమాత్రంగానే కనిపిస్తోంది.

మరోవైపు ప్రపంచ రాజకీయ చదరంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈసారి ఒమన్‌ను టార్గెట్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రపంచ చమురు సరఫరాలకు అత్యంత కీలకమైన హోర్మూజ్ జలసంధిపై పట్టుకోసం ఏ దేశమైనా ప్రయత్నిస్తే వారిని ఉఫ్ అని ఊదేస్తామంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ సమాజంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వివాదం కేవలం సముద్ర జలాలకే పరిమితం కాలేదు. పశ్చిమాసియాలో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరాలంటే గల్ఫ్ దేశాలు కచ్చితంగా అబ్రహం ఒప్పందాన్ని చేర్చాల్సిందేనంటూ కండిషన్ పెట్టారు. వారు మాకు బాకీ పడి ఉన్నారు అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అమెరికా విదేశాంగ విధానంలో రాబోయే పెను మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి. మే 28న జరిగిన కేబినెట్ సమావేశంలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిని ఇరాన్, ఒమన్ కలిసి ఉమ్మడిగా నియంత్రించే ప్రతిపాదన వ్యవస్థ గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన అత్యంత కఠినంగా స్పందించారు. హోర్ముజ్ అనేది అంతర్జాతీయ జలక్షేత్రం. దీనిని ఎవరూ తమ గుప్పిట్లో ఉంచుకోలేరు. ఒమన్ కూడా మిగిలిన దేశాల్లానే ప్రవర్తించాలి. లేదంటే మేం వారిని తుడిచిపెట్టేయాల్సి వస్తుంది అని నేరుగా హెచ్చరించారు. మరోవైపు ఇరాన్ వ్యవహారంలో ట్రంప్ ఒక వ్యూహాత్మక లింక్ పెట్టారు. సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్తాన్, టర్కీ వంటి దేశాలు ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణీకరించే అబ్రహం ఒప్పందాలపై సంతకం చేస్తేనే ఇరాన్‌తో ఏదైనా డీల్ కుదురుతుందని ఆయన స్పష్టం చేశారు. దీని వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి ప్రపంచంలోని మొత్తం చమురు వాణిజ్యంలో సుమారు 20-30 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతోంది. దీనిపై ఇరాన్ లేదా ఇతర దేశాల పట్టు పెరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అమెరికా చేతుల్లో ఉండదు. తన మొదటి పదవీ కాలంలో ఇజ్రాయెల్- అరబ్ దేశాల మధ్య కుదిర్చిన అబ్రహం ఒప్పందాలను ట్రంప్ తన గొప్ప విజయంగా భావిస్తారు. ఇప్పుడు దీనిని పాకిస్తాన్, టర్కీ వంటి దేశాలకు కూడా విస్తరించడం ద్వారా ఇరాన్‌ను ఒంటరి చేయాలనేది ఆయన ప్లాన్. ఇరాన్‌పై ఒత్తిడి, సైనిక ఒత్తిడిని పెంచడం ద్వారా తమ అణ్వాయుధ కార్యక్రమాలను విడిచిపెట్టేలా చూడటమే అంతిమ లక్ష్యం. ట్రంప్ తన ప్రత్యేక దూతలు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లను ఇప్పటికే రంగంలోకి దించారు. రాబోయే కొద్ది నెలల్లో గల్ఫ్ దేశాలపై ఈ ఒప్పందాల కోసం తీవ్రమైన ఒత్తిడి రానుంది. ముఖ్యంగా సెప్టెంబర్ 2025 నాటికి ఈ ప్రాంతంలో కొత్త పన్ను విధానాలు, రక్షణ ఒప్పందాలు అమల్లోకి రానున్న వేళ ఈ లోపే ప్రపంచ కూటమి ఏర్పాటు చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. హోర్ముజ్ జలసంధిలో స్వల్ప ఉద్రిక్తత తలెత్తినా పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ ధరలు పెరగడం చూస్తూనే ఉన్నాం. సౌదీ అరేబియా ఇప్పటికే పాలస్తనా దేశం ఏర్పడితే ఇజ్రాయెల్ దేశంతో ఒప్పందం చేసుకుంటామని చెబుతోంది. పాకిస్తాన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఇప్పుడు ట్రంప్ హెచ్చరికలతో ఈ దేశాలు తమ నిర్ణయాలను మార్చుకుంటాయా లేదా అమెరికాపై ఎదురుతిరుగుతాయా అనేది ఆసక్తిగా మారింది. తుడిచిపెట్టేస్తాం అంటూ చేసిన హెచ్చరిక బెదిరింపులేనా లేదా నిజంగానే సైనిక చర్యల ఉంటుందా అనే భయాందోళన ప్రపంచవ్యాప్తంగా మొదలైంది.

# భావితరాల అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తాం

**ఏలూరు జిల్లా మే 28 చట్టం ప్రతినిధి :** స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, పట్టణ పరిధిలోని 10 క్లస్టర్లలో రెండవ రోజు మహానాడు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు హాజరై పలు ప్రాంతాల్లో నిర్వహించిన మహానాడు వేడుకల్లో పాల్గొన్నారు.

మొదటగా ఆగిరిపల్లి మండలంలోని ఆగిరిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నూజివీడు మండలం అన్నవరం గ్రామంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత చాట్రాయి మండలం అరుగోలనుపేట గ్రామంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి జెండా పండుగ అని పేర్కొన్నారు. మహానాడులో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గతంలో అమలు చేసిన అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికలపై సమగ్రంగా చర్చించి రాష్ట్ర అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహానాడు అభివృద్ధికి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక ప్రణాళికలు సిద్ధం చేసిందని, భావితరాల అభ్యున్నతి కోసం పలు పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా యువతకు సుమారు 8 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే తగిన బుద్ధి



చెబుతారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భావితరాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి

**రాయికల్ మే 28 చట్టం :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను గురువారం రాయికల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా టీడీపీ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడి బజార్ లోని తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సోమ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజలను, పేదలను, బడుగు బలహీన వర్గాల ప్రజలను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి దొరతనాన్ని ఉక్కుపాదంతో అణచివేసి, ప్రతినిత్యం ప్రజల అవసరాలు తెలుసుకుని అభివృద్ధి దిశలో నడిపిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని కొనియాడారు. డ్వాక్రా మహిళా సంఘాలకు నాంది పలికి, మహిళలంటే ఆదిపరాశక్తి అని చాటి, మహిళలకు ప్రతి రంగంలో 50 శాతం రిజర్వేషన్ ఉండాలని, ప్రతి రంగంలో ముందుండాలని మహిళలను ప్రోత్సహించిన మహాయోధుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కల్లెడ రాజరెడ్డి, బొల్లారపు రాజేశం, చింత అశోక్, ఎస్.కె. మున్వర్, మారంపెల్లి సాయిలు, సామల్ల ప్రసాద్, బైరి జనార్దన్, సిద్దాల భీమయ్య, ఆత్రం ఆనంద్, కొత్తపెల్లి హన్మాండ్లు, మహమ్మద్ సవీర్, తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా

### ఎఫ్‌సిఐ ద్వారా ఎందుకు కొనరో చెప్పాలి
### బిజెపి నేతలపై మండిపడ్డ మంత్రి అడ్లూరి

జగిత్యాల,మే28 : ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గురువారం జగిత్యాల జిల్లాలో మంత్రి అడ్లూరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాలు పేరుతో దోచుకుంటున్నామని బీజేపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భద్రాద్రి రాముడి ఆలయం ముందు మాట్లాడాలని మంత్రి అడ్లూరి సవాల్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ నాయకత్వం సరిగా లేకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డితో కలసి పనిచేద్దామని అన్నారని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురావడంలో కేంద్ర మంత్రులు విఫలమయ్యారని విమర్శించారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి బీజేపీ ఎంపీలు నిధులను తీసుకురావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేశారు.

ఇదిలావుంటే ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బక్రీద్ సందర్భంగా ధర్మపురిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రూ.7 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతీయువకులు స్వయం ఉపాధి పొందడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పదో తరగతి, ఇంటర్ పూర్తయిన యువతీయువకులకు స్వయం ఉపాధి కోసం రూ.2 లక్షల రుణాలు బ్యాంకు ద్వారా ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆసక్తి కలిగిన యువత రుణాల ద్వారా స్వయం ఉపాధి పొందాలని మంత్రి కోరారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ ఛైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సంగనభట్ల దినేష్ తదితరులు ఉన్నారు.

## V O A,(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్), సమస్యలు పరిష్కరించాలి ;



**బోయిన్ పల్లి మండలం / మే 28 ,(చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలేజ్ ఆర్గనైజన్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సిపిఎం పార్టీ పక్షాన మండల కేంద్రంలో గత పది రోజుల నుంచి నిరావాదిక సమ్మె చేస్తున్న వారిని సందర్శించి సిపిఎం పార్టీ పక్షాన మద్దతు తెలుపడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం వారి డిమాండ్ల సాధన ఏదైతే ఉందో పరిష్కరించాలని, ఎ వా ఓా, లకు, కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలని, S E R P, ఉద్యోగులుగా గుర్తించి H R, పాలసీ వర్తింపజేయాలి. అర్హులైన వివో ఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలి, V O A సాధారణ మరియు ఆరోగ్య భీమా సౌకర్యం 20 లక్షలు కల్పించాలి, ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలి, 58,G O, ను సవరించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, గ్రేడింగ్ విధానం తీసివేయాలి, డైరెక్ట్ వారి వేతనం బ్యాంకు ఖాతాలో జమ చేయాలి,పని భారం తగ్గించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు, గురి జాల శ్రీధర్,మరియు ఎ వా ఓా, లు, మంత్రి మణెమ్మ, కొనుగటి భాగ్య లక్ష్మి, గుండెల్లి వరలక్ష్మి,మార మహేందర్, చంద్రగిరి మల్లేశ్వరి, ఆ క్కన పెల్లి కాంతవ, మల్లారపు జయసుధ, బొంగాని జ్యోతి, వంచ మమత. నర్సింగ్ రోజు కళావతి, పెరుక ఆ నిత, కట్ట అపర్ణ. తదితరులు పాల్గొన్నారు.

## ఆహూతులతో కళకళలాడిన మహానాడు ప్రాంగణాలు



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 28 చట్టం ప్రతినిధి :** ఎన్టీఆర్ జన్మదినం మరియు మహానాడుకు రెండో రోజైనగురువారం మహానాడు కార్యక్రమం వర్చువల్ విభాగంలో ఘనంగా జరిగాయి. ఆగిరిపల్లి మండలంలో క్లస్టర్ 10 లో భాగంగా పొన్నం కన్వెన్షన్ నందు జరిగిన మహానాడు ఆహుతులతో కిటకిటలాడింది. నాయకుల ప్రసంగాలు శ్రద్ధగా వింటూ ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యకర్తలు మీటింగును ఆస్వాదించారు. మధ్యాహ్నం భోజనం విరామం లో ఆగిరిపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించిన పార్టీ నాయకులకు దుశ్శాలువలతో, పూలదండలతో సన్మానించి గౌరవించారు .అలాగే ఆగిరిపల్లి మండలం క్లస్టర్ నైన్ ఈదర గ్రామంలో కూడా కార్యక్రమం అద్భుతంగా జరిగిందని క్లస్టర్ ఇంచార్జ్ చీకటి కళ్యాణ్ తెలిపారు.శుమరు రెండువేల మంది హాజరయ్యారని ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహాయపడిన కార్యకర్తలు నాయకులకు ఇన్చార్జి చీకటి కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఆగిరిపల్లి లో మహానాడు కార్యక్రమానికి ఇన్చార్జీలుగా వ్యవహరించిన పార్టీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు

## ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా నూతన విగ్రహావిష్కరణ



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 28 చట్టం ప్రతినిధి :** ఆంధ్రుల ఆరాధ్య దైవం సినీ రారాజు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆగిరిపల్లిలో బ్రాహ్మణ బజార్ నందు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు. తెలుగుదేశం నాయకులు పొన్నం లక్ష్మణరావు కు సంభందించిన వ్యాపార కూడలి నందు ఏర్పాటుచేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఉదయం 11 గంటలకు మంత్రి సారథి ఆవిష్కరించారు. విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పొన్నం లక్ష్మణరావు, ఆగిరిపల్లి మండల తెలుగుదేశం నాయకులు నక్కనబోయిన వేణు, ఆగిరిపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు పమర్తి నరసింహారావు, మరియు తెలుగుదేశం నాయకులు మాదల సత్య కుమార్, మాదల శివరాం ప్రసాద్, మడుపల్లి గోపాలకృష్ణ కుమార్, ముల్లంగి శ్రావణ్ కుమార్ ,మాజీ గ్రామ సర్పంచ్ చవటపల్లి విక్టర్ మరియు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.


## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### చివరి ధాన్యం గింజవరకు కొంటాం
### మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి

మంచిర్యాల,మే28 : తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. చివరి ధాన్యం గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పేర్కొన్నారు. గురువారం చెన్నూరు మండలం బావురావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసారి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్ల పక్రియ కొనసాగుతుందని వివరించారు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## ప్రజాహితుడు నందమూరికి నా అక్షరాంజలులు




తెలుగు రాష్ట్రానికే గాక భారతావనిలోనే
శ్రీరాముడైన,శ్రీకృష్ణుడైన
ప్రజలకు గుర్తుకొచ్చేది
నందమూరి తారకరామారావు.
పౌరాణిక పాత్రలైన, సాంఘిక పాత్రలైన
పాత్రకే ప్రాణం పోసి
నటనకే వన్నె తెచ్చిన నందమూరి నట సార్వభౌములే.

కర్తవ్యనిర్వాహణ,సమయపాలనకు పాటించి
ప్రజాసంక్షేమం కోసం తెలుగుదేశం
రాజకీయపార్టీని స్థాపించి
కేవలం ఏడాదిలోపే
అత్యధిక మెజారిటీతో విజయం సాధించి
ప్రపంచ రికార్డును సాధించిన నందమూరి
ప్రజానాయకుడు
స్త్రీలకు, దివ్యాంగులకు
అట్టడుగు ప్రజలకొరకై
సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన
ప్రజాహితులు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికే
చాటిన భాషాభిమాని
ప్రజలే నా దేముళ్ళని
ప్రజా సంక్షేమమే నా కర్తవ్యమని
విద్యా వైద్యం ఉచితంగా
బడుగు వర్గాలకు అందుబాటులో ఉండాలని
ప్రవేశపెట్టిన పేదలపెన్నిధి.

మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై
ప్రతిపక్షాలను ఏకత్రాటిపై తెచ్చి
అత్యున్నత దేశ ప్రధాని పదవిని
తృణప్రాయంగా వదలిన నందమూరి
తారక రామారావు గారు
మీ కివే నా అక్షరాంజలులు...!!

కవిమిత్ర,సాహిత్యరత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
( పుష్యమి)
సెయింట్ లూయిస్



చట్టం సాహితీ లోకం 95814 19999

## చివరికి ఏదీ నీతో రాదు

( In the End Nothing Comes With you)



చివరికి ఏదీ నీతో రాదు
పోయేప్పుడు ఏదీ నీది కాదు
నీ వెంట ఏదీ రాదు..ఎవరూ నీతో రారు.
ఒంటరిగా వచ్చిన నీవు
ఒంటరిగానే తిరిగి వెళతావు.

అమ్మ కడుపున పడినప్పుడు..నీవు
ఒక్కడివే. కెవ్వున కేక వేసినప్పుడూ..
నీవు ఒక్కడివే. ఆపైనే నీకు ఆప్తులు
బంంధువులు..బంధాలు అన్నీ..!

బతికి ఉన్నప్పుడు..మనం చేసే మంచే
మన వెంట కడదాకా..ఉంటుంది.
మనం తలపెట్టిన మేలే మన
వెన్నంటి ఉంటుంది..భువి లోన..దివి లోన.

సంపాదించిన ఆస్థి పాస్తులు
కన్న వారి పరం. సంతానం,
బంధువులు శ్మశానం వరకూ
వెన్నంటి ఉంటారు. ఆపై
ఒంటరి తిరోగమన పయనమే.

వెంట రాని సంపద కోసం
వెమర్లాడక..వెంట వచ్చే
పుణ్యాలను ఆచరించడం..
అనుసరించడం మంచిది.

హోదాలు, పదవులు,సంపదలు
‘ జీవం ‘ ఉన్నంత వరకే.
‘ ప్రాణం ‘ పోతే..ఎంతటి గొప్పైనా
పిడికెడు..బూడిద తో సమానమే..!

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## మనసే ఒక పాట



పల్లవి
మనసే ఒక పాటై పాడుతోంది
మౌనమే రాగమై సాగుతోంది
గాయం లేని గీతమై విరిసింది
హాయిగా నాలో నిలిచింది

చరణం 1
వెన్నెల వెలుగుల్లో నీ నవ్వు తళుక్కుమనగా
కన్నుల కలలన్నీ కవితలై విరిసెనుగా
ప్రతి ఊపిరిలోనూ నీ పేరే మ్రోగుతుంటే
బ్రతుకంతా పండుగై వెలిగింది వెలుగులా

పల్లవి
మనసే ఒక పాటై పాడుతోంది
మౌనమే రాగమై సాగుతోంది

చరణం 2
మనసు మన వశమై ప్రశాంతమైతే
ధరణిలో సాధించలేనిది ఏదీ లేదులే
ఆశలే
ఊపిరై,
శ్వాసే
గీతమైతే
ఆగదీ పయనం, చేరును గమ్యం రేపే

పల్లవి
మనసే ఒక పాటై పాడుతోంది
మౌనమే రాగమై సాగుతోంది

రచన:ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు జిల్లా
చరవాణి:9963288544

చట్టం సాహితీ లోకం 95814 19999

## అన్యోన్య దాంపత్యం



ఉండాలి చిలకా గోరింకల్లా దంపతులు
చిన్న చిన్న సమస్యలకు చేయకూడదు విడిపోవడాలు
తీర్చుకోకూడదు పగలు ప్రతీకారాలు
ప్రతి ఒక్కరికి వస్తూనే ఉంటాయి చిన్న చిన్న తగాదాలు
కూర్చుని మాట్లాడుకోవాలి చేసిన పొరపాట్లు
ఇరువురి మనస్సాక్షి ప్రకారం చేసుకోవాలి పరిష్కారాలు
కుటుంబ సభ్యులతోనే పంచుకోవాలి విషయాలు
ఉండకూడదు మూడో మనిషి జోక్యాలు
ప్రతి ఒక్క మనిషికి ఉంటాయి ఎన్నో సమస్యలు
పక్కవారి సమస్యలు ఎదుటివారికి వినోదాలు
విప్పకూడదు ఎవ్వరిముందు నీ బాధల చిట్టాలు
ఇంటిగుట్టు లంకకు చేటు అన్నది తెలుసుకుంటే ఎంతో మేలు
కాకూడదు వాళ్ళ చేతుల్లో మనం కీలు బొమ్మలు
ఎందరో ఉంటారు అవకాశవాదులు
వాళ్ల చేతుల్లో పెట్టకూడదు నీ రహస్యాల తాళాలు
చెబుతూ ఉంటారు మనశ్శాంతి లేని పనికిమాలిన సలహాలు
వాళ్ల పబ్బం గడుపుకోవటానికే చేస్తారు ఎన్నో వింత విన్యాసాలు
అది నమ్మి వాళ్ళ చేతుల్లో పడ్డావో
నాశనమే మీ ఇద్దరి జీవితాలు
అందుకే తీసుకోవాలి భార్యాభర్తలు కలిసి సొంత నిర్ణయాలు
చివరకు మీరిద్దరే కడవరకు ఉండాల్సిన ఆలుమగలు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:-హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999


## ఒంటి గుడిసె :



ధరణికి దండం పెట్టి
మట్టి ముద్దలైతే పిసికి,
గుడిసె గోడలైతే నిర్మించాను,
అయినా
బానిసత్వం
అలవర్చుకోలేదు,
ముండ్ల
కొమ్మలు,
తాటిచెట్లాకులు
చెలిగి,
గుడిసె కప్పైతే
కప్పుకున్నాను,
కానీ
చెట్టుకు విసమంత
మోసం చేయలేదు,
వెరసి
గుడిసె నిస్వార్ధ
నిలయమై నిలిచింది,
గుడిసె మెరిసింది
నా మనసు
గుడిసెపై కురిసింది,
నా సంసారసొంతం
గుడిసై సాగింది,
కానీ
నా “ఆత్మగౌరవం “
వదులుకోలేదు,
నా ధర్మతత్వం
మిద్దె మెడలకు
యధార్ధ తాత్త్వమై
మానవజాతికి
ఆదర్శమై నిలిచింది,
గుడిసె నిలిసింది,
గుడిసె మెరిసింది,
గుడిసె గెలిచింది,
జైహింద్,

డాక్టర్,కందుల సుధాకర్,
తెలంగాణ కేసరి,
సోషల్ రిఫార్మర్,
సేవరత్న,స్వర్ణనంది
అవార్డు గ్రహీత,
మానవ
విలువల
సందేశకుడు,
ఖమ్మం జిల్లా
9390708322.

చట్టం సాహితీ లోకం 95814 19999



## కవితా మంజరి

కవితా --- ఊహల ఊటవి నువ్వు,
ఎప్పుడు వస్తావో నీవు,
ఎందుకు వస్తావో నీవు,
ఎలా మాయమవుతావో నీవు॥

కవితా --- సంతసానివి నువ్వు,
సంబర పరుస్తావు నీవు,
సవ్వడులు చేయిస్తావు నీవు,
చిందులు తొక్కిస్తావు నీవు॥

కవితా --- చక్కదనానివి నువ్వు,
పసికందులా వస్తావు నీవు,
పడుచులా మారుతావు నీవు,
పసందు కలిగిస్తావు నీవు॥

కవితా --- ప్రకాశించే పుష్పానివి నువ్వు,
పరిమళాల పవనానివి నీవు,
ప్రకృతికి ప్రతిబింబానివి నీవు,
పాఠకులకు పసందువు నీవు॥

కవితా --- పున్నమి జాబిలివి నువ్వు,
తెల్లని వెలుగువు నీవు,
చల్లని వెన్నెలవి నీవు,
మెల్లని విహారివి నీవు॥

కవితా --- కళ్ళకు అక్షరాలవు నువ్వు,
పెదాలకు పదాలవు నీవు,
మదులకు మత్తువి నీవు,
హృదులకు కౌగిలివి నీవు॥

కవితా --- లోకానికి లావణ్యానివి నువ్వు,
అందంతో అలరిస్తావు నీవు,
అలంకారాలతో ఆకర్షిస్తావు నీవు,
ఆనందాల్లో ముంచేస్తావు నీవు॥

కవితా --- సాహితీజగతిలో సుధవు నువ్వు,
నోర్లను ఊరిస్తావు నీవు,
అంతరంగాలను అంటుకుంటావు నీవు,
అనంతమైన భావాలను మేల్కొల్పుతావు నీవు॥

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.

చట్టం సాహితీ లోకం 95814 19999

## పెన్ను ఓ గన్ను



కత్తి కన్నా కలం గొప్పది
ప్రతిది కటువుగానే చూస్తది
సత్యానికి నిదర్శనం కలం
అసత్యానికి పిడిభాకు కలం!

కావ్యాన్ని వ్రాయాలన్నా
కవితకు రూపం ఇవ్వాలన్నా
కరడుగట్టిన ఉగ్రవాదాన్ని
రూపుమాపాలన్నా మూలం కలం!

ప్రపంచాన్ని ఏలాలన్నా
ప్రతి సమాచారం ఇవ్వాలన్నా
ప్రగతికి బాటలు వేయాలన్నా
ప్రతి నిత్యం వాడేది కలం!

విద్యకు మూలాధారం
సరస్వతమ్మ కటాక్షం
తనుకరుగుతూ వెలుగునిపంచే
సర్వాధికార ఆయుధం కలం!

కత్తులతో ఆపలేని యుద్ధం
కలంతో నివారించొచ్చు
మహోత్తరమైన సందేశం
మంచి కలంతోనే సాధ్యం!

డా.ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా.

చట్టం సాహితీ లోకం 95814 19999

## దేశభక్తి గీతం



భరతమాతకు వందనం
భవ్య చరితకు వందనం
దివ్య ధాత్రికి వందనం
మాతృ భూమికి వందనం

రాముడేలిన రాజ్యము
భరతుడేలిన దేశము
కృష్ణుడే భగవద్గీతను
ప్రవచించిన ప్రదేశము

గాంధీ పుట్టిన దేశము
శివాజీ ఏలిన వీర గడ్డ
అల్లూరి పుట్టిన ప్రదేశము
పటేలు జన్మించిన రాజ్యము

పవిత్ర భారత దేశము
ప్రపంచాన ప్రఖ్యాతము
ఋషులు పుట్టిన స్థలమిది
పుణ్య భూమి నా దేశము

భగవంతుడు అవతరించెను
ఇచట దశావతారుడుగను
పది అవతారములెత్తెను
పవిత్ర ధరణి మన దేశము

వేదములు పుట్టిన వేద భూమి
పవిత్రమే మన భరత భూమి
కాశీ రామేశ్వరములు తిరుపతి
పలు పుణ్య క్షేత్రములున్నవి

ద్వాదశ జ్యోతిర్లింగములు
వెలసినట్టి పుణ్య భూమి
గంగోత్రి యమునోత్రులు
కేధార్ నాథ్ బద్రీనాథులు

ఆసేతు హిమాచలములోన
ఎన్నెన్నో పుణ్య క్షేత్రములు
భరతదేశమున పుట్టడము
పూర్వజన్మ సుకృత ఫలము

అక్కి నర్సింలు గౌడు
విశ్రాంత ఉపాధ్యాయులు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## కాశ్యపి (ధరిత్రి) విశిష్టత

చట్టం సాహితీ లోకం 95814 19999

కాశ్యపి అంటే మన కన్నతల్లి భూదేవి
ప్రజాపతి కూతురిగా నిలిచిన మాతృమూర్తి ఈ దేవి.

విశ్వాన్ని తన గర్భంలో మోసే అనంత శక్తి స్వరూపిణి
కోట్లాది జీవరాశులను సాకే కరుణామయి.

పచ్చని పట్టుచీర కట్టినట్టు అలరారుతుంది ఆమె ప్రకృతి
ఆమె నవ్వుల్లోనే దాగి ఉంది సకల జీవుల సద్గతి.

ఎండకు ఎండి వానకు తడిసినా వీడదు తన సహనము
కోపగించి ఊగితే జరిగిపోవును సర్వనాశనము.

నదులను జడలుగా మార్చుకుని ప్రవహింపజేస్తుంది
పండించే పంటలతో ఆకలి మంటలను తీరుస్తుంది.

సిరిసంపదలను తన గర్భంలో దాచి ఉంచిన రత్నగర్భ ఆమె
ఎంత భారమైనా చిరునవ్వుతో మోసే ఓరిమి ఆమె.

మానవుడు చేసే గాయాలను భరిస్తూ చూస్తుంది
తనను నమ్మిన వారికి సర్వస్వం ధారపోస్తుంది.

ఆమె పవిత్ర చరణాలకు సదా వందనములు చేయాలి మనం
ఆమెను కాపాడుకోవడమే మన మొదటి కర్తవ్యం.

ఆకాశమంత విశాలమైన మనసున్న ధన్యజీవి కాశ్యపి
కోటి జన్మలకైనా రుణం తీర్చుకోలేని పూజ్యనీయ దేవి.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో,
షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా

--------



# సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా

## మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్



24 ఏళ్ల వయసులో పెద్ద కుమార్తె రెనీని దత్తత తీసుకున్నప్పుడు ఎదుర్కొన్న విమర్శలను, ఇబ్బందులను బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ తాజాగా గుర్తుచేసుకుంది. ఒక సింగిల్ మదర్‌గా తల్లి కావాలనే తన నిర్ణయం వల్ల కెరీర్ ముగిసిపోతుందని అందరూ భావించారని, చివరికి తన మేనేజర్ కూడా తనను వదిలేసి వెళ్లిపోయాడని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుస్మితా సేన్ మాట్లాడుతూ.. 'నేను రెనీని దత్తత తీసుకున్నప్పుడు నా మేనేజర్ నన్ను వదిలి పారిపోయాడు. 'నీకు కెరీర్ పట్ల సీరియస్ నెస్ లేదు.. 24 ఏళ్లకే తల్లి అయిన వ్యక్తికి నేను మేనేజర్‌గా ఉండలేను' అని చెప్పాడు. అంతేకాదు, ఇకపై నాకు హీరోయిన్‌గా అవకాశాలు రావని, కేవలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే మిగిలిపోతానని చాలామంది హెచ్చరించారు అని సుస్మితా చెప్పుకొచ్చింది. అయితే తనకు పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించనప్పటికీ, మాతృత్వమే తనను మరింత బలోపేతం చేసిందని సుస్మితా చెప్పారు. కూతురు వచ్చిన తర్వాతే నా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ సినిమాలు ఇచ్చాను. రెనీని దత్తత తీసుకున్న తర్వాత 'ఆంఖే', 'మై హూ నా', 'మైనే ప్యార్ క్యూ కియా' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించాను. ఇటీవలి కాలంలో 'ఆర్య' వెబ్ సిరీస్, 'తాలి' బయోపిక్‌లతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన నటనతో అలరించాను అంటూ సుస్మితా చెప్పుకొచ్చింది. ఇక సుస్మితా సేన్ జీవితంలో మాతృత్వానికి ఎప్పుడూ మొదటి స్థానమే ఉంటుంది. 2010లో ఆమె 'అలీషా' అనే మరో అమ్మాయిని కూడా దత్తత తీసుకున్నారు. వీరిద్దరితో కలిసి తనదైన ఒక అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. సుస్మితా పెద్ద కుమార్తె రెనీ కూడా ప్రస్తుతం యాక్టింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. భయం లేకుండా, ఒదిగి ఉండటాన్ని తన తల్లి నుంచే నేర్చుకున్నానని రెనీ పలు సందర్భాల్లో చెప్పారు. 1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన సుస్మితా సేన్, ఆ తర్వాత తన వ్యక్తిగత నిర్ణయాలపై వచ్చిన విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా, అనుకున్నది సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.




# సందీప్ సినిమాల్లో హీరోయిన్లది భావోద్వేగ పాత్ర

## స్పిరిట్‌లోనూ అదే కనిపిస్తుందన్న దర్శకుడు హేమంత్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా ప్రముఖ దర్శకుడు హేమంత్ మధుకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరోయిన్ పాత్రల గురించి మాట్లాడిన హేమంత్ మధుకర్.. ఆయన సినిమాల్లో కనిపించే రొమాంటిక్ సన్నివేశాలను చూసి హీరోయిన్లకు కేవలం గ్లామర్ పాత్రలే ఉంటాయని అనుకోవడం తప్పని అన్నారు. సందీప్ తన కథల్లో మహిళా పాత్రలను చాలా బలంగా, భావోద్వేగాలకు దగ్గరగా రాస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన 'అర్జున్ రెడ్డి'లో శాలినీ పాండే పోషించిన ప్రీతి పాత్రను, అలాగే 'యానిమల్'లో రష్మిక మందన్న చేసిన గీతాంజలి పాత్రను ఉదాహరణగా చెప్పారు. ఆ పాత్రలు కేవలం హీరోకు జోడీగా మాత్రమే కాకుండా కథలో కీలకమైన భావోద్వేగ బలాన్ని ఇచ్చాయని అన్నారు. త్రిప్తి దిమ్రి ఎంపికపై కూడా హేమంత్ స్పందించారు. నటీనటుల మధ్య పోలికలు పెట్టడం సరికాదని, ప్రతి పాత్రకు తగిన నటుడిని లేదా నటిని దర్శకుడు ఎంపిక చేస్తాడని చెప్పారు. 'స్పిరిట్'లోని పాత్రకు త్రిప్తి దిమ్రి పూర్తిగా సూట్ అవుతుందని భావించి సందీప్ ఆమెను ఎంపిక చేశారని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమాలో త్రిప్తి నటన ప్రేక్షకుల అంచనాలను మించేలా ఉంటుందని హేమంత్ మధుకర్ ధీమా వ్యక్తం
చేశారు. ఇప్పటికే 'యానిమల్' సినిమాతో త్రిప్తి దిమ్రికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'స్పిరిట్'లో నటించడం ఆమె కెరీర్‌లో మరో కీలక మలుపుగా మారనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక 'స్పిరిట్' సినిమా విషయానికి వస్తే.. ఇది పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సందీప్ రెడ్డి వంగా స్టైల్‌లో యాక్షన్, ఎమోషన్, ఇంటెన్స్ డ్రామాతో ఈ సినిమా రూపొందనుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం.




# చిన్న నిర్మాతలను పట్టించుకోవడం లేదు

## నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్‌లో ఇటీవల నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య కొనసాగుతున్న 'పర్సంటేజ్ విధానం' వివాదం పెద్ద చర్చగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు స్టార్ నిర్మాతలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాజమండ్రిలో కలవడం ఇండస్ట్రీలో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ భేటీపై ఇప్పుడు నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ, ఫైన్ స్క్రీన్స్ సాహు గారపాటి, వృద్ధి సినిమాస్ వెంకట్ సతీశ్ కిలారు, ఎస్ఎల్వీ సినిమాస్ చెరుకూరి సుధాకర్ తదితర ప్రముఖ నిర్మాతలు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లలో 'పర్సంటేజ్ విధానం' అంశంపై చర్చించినట్లు సమాచారం.

అయితే ఈ భేటీలో చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలకు ప్రాతినిధ్యం లభించలేదని నిర్మాత ధీరజ్ మొగిలినేని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన 'సమ్మర్ హాలిడేస్' సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ విషయంపై స్పందించారు.'మాకు కూడా చాలా



సమస్యలు ఉన్నాయి. రూ.100 కోట్లకు పైగా బడ్జెట్‌తో సినిమాలు తీసే పెద్ద నిర్మాతల సమస్యలు వేరు. చిన్న, మీడియం రేంజ్ సినిమాలు నిర్మించే నిర్మాతల సమస్యలు మరోలా ఉంటాయి. పవన్ కళ్యాణ్ గారిని కలిసేందుకు వెళ్లినప్పుడు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మమ్మల్ని ఎవర్నీ పిలవలేదు. కేవలం వాళ్లే వెళ్లారు' అంటూ ధీరజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన అభిప్రాయాన్ని వివరించేందుకు ఆయన ఆసక్తికర ఉదాహరణ కూడా చెప్పారు. 'జూబ్లీహిల్స్‌లో 1000 గజాల ప్లాట్‌లో రూ.10 కోట్లతో ఇల్లు కట్టుకునేవారి సమస్యలు ఒకలా ఉంటాయి. మణికొండలో 250 గజాల ప్లాట్‌లో ఇల్లు కట్టుకునేవాడి సమస్యలు మరోలా ఉంటాయి. ఇద్దరూ ఇళ్లే కడుతున్నారు కానీ పరిస్థితులు, అవసరాలు వేరు. అలానే పెద్ద సినిమాలు తీసేవారి సమస్యలు వేరు.. చిన్న నిర్మాతల సమస్యలు వేరు' అని వ్యాఖ్యానించారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న పర్సంటేజ్ వివాదంలో
చిన్న నిర్మాతల ఇబ్బందులను ఎవరూ సరిగా అర్థం చేసుకోవడం లేదని ధీరజ్ అన్నారు. త్వరలోనే చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలంతా కలిసి పవన్ కళ్యాణ్‌ను కలసి తమ సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పైరసీ సమస్యపై కూడా ఆయన స్పందించారు. సినీ పరిశ్రమకు పైరసీ పెద్ద ముప్పుగా మారిందని, దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా మాట్లాడేందుకు పవన్ కళ్యాణ్ సహకారం తీసుకుంటామని వెల్లడించారు.

--------------

# కరుప్పు.. మొదటి హీరో విజయే




కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రాజకీయాల్లోకి వెళ్లేముందు ఆయన చివరి చిత్రంగా 'కరుప్పు' సినిమాను చేయాల్సిందని.. కానీ కొన్ని కారణాల వల్ల ఆయన ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవడంతో, ఈ అవకాశం హీరో సూర్యను వరించిందని దర్శకుడు ఆర్జే బాలాజీ తెలిపాడు.విజయ్ రాజకీయాల్లోకి వచ్చే ముందు ఎలాంటి సినిమా చేయాలనే దానిపై తాము రెండు మూడు సార్లు సమావేశమై చర్చించామని బాలాజీ చెప్పారు. అయితే విజయ్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నా, ఆయన చెప్పిన కారణాలు సమంజసంగానే ఉన్నాయని, ఆయన నిర్ణయాన్ని తాను గౌరవించానని తెలిపారు. అంతేకాదు, కథా చర్చల సమయంలో విజయ్ అడిగిన సరైన ప్రశ్నలే స్క్రిప్ట్‌ను మరింత మెరుగు పరచడానికి సహాయపడ్డాయని, అందుకే సినిమా ప్రారంభ క్రెడిట్స్‌లో విజయ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపానని బాలాజీ పేర్కొన్నారు. ఆ తర్వాత నిర్మాతల కోరిక మేరకు ఈ కథను సూర్యకు వినిపించగా, ఆయనకు బాగా నచ్చి కొన్ని మార్పులు సూచించారు. అలా సూర్య హీరోగా 'కరుప్పు' సినిమా పట్టాలెక్కింది. తమిళ గ్రామదేవుడు 'కరుప్పసామి'.. అవినీతిపై పోరాడేందుకు ఒక లాయర్ అవతారంలోకి మారే ఫాంటసీ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కింది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం మే 15, 2026న థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. సినిమా చూసిన తర్వాత ముఖ్యమంత్రి విజయ్ స్వయంగా చిత్రబృందాన్ని ఫోన్ చేసి అభినందించడం విశేషం.

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన లేటెస్ట్ హీస్ట్ థ్రిల్లర్ మూవీ 'కర' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయింది. మంచి అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ప్లిక్స్‌లో డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకుంటుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. అలాగే ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో కూడా స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో ఈ సినిమాను వీక్షించే అవకాశం దక్కింది. 'కర' సినిమాలో ధనుష్ తనదైన స్టైల్‌లో ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. హీస్ట్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో సస్పెన్స్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌ను మిళితం చేస్తూ దర్శకుడు విఘ్నేష్ రాజా కథను రూపొందించారు. అయితే కథనం నెమ్మదిగా సాగడం, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను పూర్తిగా ఎంగేజ్ చేయలేకపోవడం వంటి కారణాలతో థియేటర్లలో ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ చిత్రంలో 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటించింది. ధనుష్‌తో ఆమె కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ప్రముఖ నటులు సూరజ్ వెంజరామూడు, కేఎస్ రవికుమార్, జయరామ్ కీలక పాత్రల్లో కనిపించారు. వీరి నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. ముఖ్యంగా థ్రిల్లింగ్ సన్నివేశాల్లో ఆయన సంగీతం సినిమాకు మరింత ఉత్కంఠను తీసుకువచ్చింది.



# చట్టం స్పోర్ట్స్

# పరిస్థితులను అంచనా వేయకపోవడంతో భారీ మూల్యం

ఐపీఎల్ 2026 సీజన్‌లో లీగ్ దశ అంతా దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు.. ప్లేఆఫ్స్‌లో మాత్రం తీవ్ర నిరాశ కలిగించింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 47 పరుగుల తేడాతో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. సీజన్ మొత్తం దూకుడైన ఆటతో టైటిల్ ఫేవరెట్‌గా గుర్తింపు పొందిన ఆరెంజ్ ఆర్మీ.. కీలక సమయంలో తడబడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ముఖ్యంగా జట్టు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, బౌలింగ్ వైఫల్యం, టాప్ ఆర్డర్ కుప్పకూలడం ఈ ఓటమికి ప్రధాన కారణాలుగా కనిపించాయి. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ హై టెన్షన్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే పిచ్ పరిస్థితులను సరిగా అంచనా వేయకపోవడం జట్టుకు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై రాజస్థాన్ బ్యాటర్లు హైదరాబాద్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ప్రత్యేకంగా 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి



హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. మరోవైపు ధ్రువ్ జురెల్ అర్ధశతకంతో జట్టుకు బలమైన మద్దతు ఇచ్చాడు. ఈ ఇద్దరి దూకుడు కారణంగా రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. హైదరాబాద్ బౌలర్లు మ్యాచ్ మొత్తం లైన్ అండ్ లెంగ్త్ కోల్పోయి పరుగులు ధారాళంగా సమర్పించుకున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్ నాలుగు ఓవర్లలో వికెట్ తీయకుండానే 64 పరుగులు ఇచ్చాడు. సాకిబ్ హుస్సేన్ కూడా భారీగా పరుగులు సమర్పించాడు. ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసినప్పటికీ అతని ఎకానమీ జట్టుకు నష్టం కలిగించింది. కీలక సమయాల్లో బౌలర్లు ఒత్తిడి సృష్టించలేకపోవడంతో రాజస్థాన్ స్కోరు అదుపుతప్పింది. 244 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. రాజస్థాన్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలోనే హైదరాబాద్ టాప్ ఆర్డర్‌ను కుదేలు చేశాడు. అభిషేక్ శర్మ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరగా, ట్రావిస్ హెడ్ కూడా త్వరగానే అవుటయ్యాడు. ఇషాన్ కిషన్ కొంతసేపు పోరాడినా పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. పవర్‌ప్లే ముగిసే సరికి 57 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోవడంతో హైదరాబాద్ పూర్తిగా ఒత్తిడిలో పడిపోయింది. తర్వాత మిడిల్ ఆర్డర్‌పై ఆశలు పెట్టుకున్న అభిమానులకు కూడా నిరాశే ఎదురైంది. హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, సలీల్ అరోరా కొంత పోరాటం చేసినప్పటికీ భారీ లక్ష్యాన్ని ఛేధించేందుకు అవసరమైన భాగస్వామ్యాలు నెలకొల్పలేకపోయారు. రాజస్థాన్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ మ్యాచ్‌పై పట్టును మరింత బిగించారు. ఫలితంగా సన్‌రైజర్స్ 19.2 ఓవర్లలో 196 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ ఓటమితో సన్‌రైజర్స్ అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. సోషల్ మీడియాలో జట్టుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసిన జట్టు.. నాకౌట్ మ్యాచ్‌లో మాత్రం ఒత్తిడిని తట్టుకోలేకపోయిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, బౌలింగ్‌లో క్రమశిక్షణ లేకపోవడం, బ్యాటర్లు బాధ్యతగా ఆడకపోవడం కలిసి హైదరాబాద్ జట్టుకు భారీ నష్టాన్ని మిగిల్చాయి.

# హార్దిక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ డిలీట్

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా షాకింగ్ డెసిషన్ తీసుకున్నాడు. బుధవారం సాయంత్రం ఆయన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది. హార్దిక్ పేజీని ఓపెన్ చేస్తే "సారీ, ఈ పేజీ అందుబాటులో లేదు" అనే మెసేజ్ వస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 40 మిలియన్లకు పైగా ఫాలోవర్లను కలిగిన ఆయన అకౌంట్ డిలీట్ కావడం వెనుక ఐపీఎల్ 2026 వైఫల్యాలే కారణమని తెలుస్తోంది. ఈ సీజన్ లో ఐదుసార్లు ఛాంపియన్స్ అయిన ముంబై టీమ్ దారుణంగా విఫలమైంది. లీగ్ స్టేజ్ లో ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలు మాత్రమే సాధించి పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకే కాకుండా హార్దిక్ పాండ్యాకు వ్యక్తిగతంగా కూడా చాలా నిరాశాజనకంగా సాగింది. గాయాలు, ఫామ్ లేమితో ఇబ్బంది పడిన ఆయన ఆడిన 8 ఇన్నింగ్స్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేయగలిగాడు. బౌలింగ్‌లోనూ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేక కేవలం 3 వికెట్లు మాత్రమే పడగొట్టారు. కెప్టెన్ గా, ప్లేయర్ గా ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఆయనపై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ఈ మానసిక ఒత్తిడిని తట్టుకోలేకనే ఆయన ఇన్‌స్టాగ్రామ్ నుండి తప్పుకుని ఉంటారని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. టీమిండియా మాజీ బ్యాటర్ వసీం జాఫర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ముంబై ఇండియన్స్ ఫ్యూచర్ ప్లాన్స్ పై స్పందించాడు. వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్ లో హార్దిక్ పాండ్యాను ముంబై కెప్టెన్‌గా కొనసాగించడం తనకు ఇష్టం లేదని ఓపెన్‌గా చెప్పాడు. అయితే ఫ్రాంచైజీ ఆయనను జట్టులోనే రీటైన్ చేసుకోవాలని సూచించాడు. కెప్టెన్సీ ప్రెజర్ లేకపోతే హార్దిక్ తన పర్సనల్ గేమ్ పై ఫోకస్ పెట్టి బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వగలరని అభిప్రాయపడ్డాడు. హార్దిక్ ప్లేస్ లో కొత్త కెప్టెన్ ఎవరనే ప్రశ్నకు, ఈ స్టేజ్ లో ముంబైకి కొత్త లీడర్‌ను ఎంపిక చేయడం అంత ఈజీ కాదన్నాడు. మొత్తం 10 జట్లు ఉన్న ఐపీఎల్ పాయింట్ల పట్టికలో ముంబై ఇండియన్స్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. లక్నో సూపర్ జైంట్స్ కంటే మాత్రమే ముంబై మెరుగ్గా ఉంది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 30




పరుగుల తేడాతో ఓడిపోవడంతో ఈ సీజన్ లో ముంబైకి ఇది 10వ ఓటమిగా నమోదైంది. వరుస ఓటముల తర్వాత హార్దిక్ పాండ్యా తన అకౌంట్‌ను తొలగించడం క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అకౌంట్ డిలీషన్ తాత్కాలికమా లేక శాశ్వతమా అనే విషయంపై హార్దిక్ టీమ్ నుండి ఎలాంటి క్లారిటీ రాలేదు.

# ఫిల్ సాల్ట్ కమ్‌బ్యాక్ పై సస్పెన్స్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంగళవారం జరగబోయే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. గాయం కారణంగా లీగ్ దశలో చాలా మ్యాచ్‌లకు దూరమైన ఇంగ్లండ్ ఎక్స్‌ప్లోజివ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ అవైలబిలిటీపై ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ స్పందించాడు. వేలి గాయానికి లండన్ లో ట్రీట్‌మెంట్ చేయించుకుని ఇండియాకు తిరిగొచ్చిన సాల్ట్ ప్రస్తుతం ఫిట్‌గా ఉన్నాడని, ప్రాక్టీస్ సెషన్స్ లో పాల్గొంటున్నారని చెప్పాడు. అయితే తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదని, మ్యాచ్ టైమ్‌లోనే నిర్ణయం తీసుకుంటామని పాటిదార్ స్పష్టం చేశాడు. లీగ్ లో సాల్ట్ ప్లేస్ లో వచ్చిన జేకబ్ బెథెల్ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఓపెనర్‌గా వచ్చిన వెంకటేష్ అయ్యర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పై క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడి ఆకట్టుకున్నాడు. ప్రీ-మ్యాచ్ ప్రెస్ మీట్ లో రజత్ పాటిదార్ మాట్లాడుతూ, ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోనూ 200 ప్లస్ స్కోర్లు నమోదు అవుతుండటంతో బౌలర్లు మనుగడ సాగించడం చాలా కష్టంగా మారుతోందని అంగీకరించాడు. ఇప్పుడున్న రోజుల్లో 220 నుండి 250 పరుగుల స్కోర్లు కూడా సురక్షితం కాకపోవడం ఫాస్ట్ బౌలర్లకు పెద్ద ఆందోళనకరమైన విషయమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం పిచ్‌లు అన్నీ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు బౌండరీలు చిన్నగా ఉండటం, మంచు ప్రభావం చూపడం బౌలర్లకు పెద్ద సవాల్‌గా మారాయని చెప్పాడు. బౌలర్లు చిన్న తప్పు చేసినా బ్యాటర్లు సిక్సర్లుగా మారుస్తున్నారని, అయితే అందుబాటులో ఉన్న కండిషన్స్ లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడానికే తాము ట్రై చేస్తామని పేర్కొన్నాడు. పిచ్ ఎలా ఉండాలనేది తమ చేతుల్లో లేదన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుండి అహ్మదాబాద్‌కు మార్చడంపై రేగిన వివాదం గురించి అడిగిన ప్రశ్నకు పాటిదార్ చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. ఈ షిఫ్టింగ్ అనేది తన కంట్రోల్ లో లేని విషయమని , అహ్మదాబాద్ స్టేడియం ఒక చారిత్రాత్మక ప్రదేశమని, ఫైనల్ ఎక్కడ జరిగినా తమ పూర్తి ఫోకస్ కేవలం మ్యాచ్ గెలిచి ఫైనల్ కు చేరడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు. మితిమీరిన టికెట్ రిక్వెస్ట్‌లు, లోకల్ పొలిటికల్ కాంప్లికేషన్స్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సమస్యల కారణంగానే బీసీసీఐ టైటిల్ పోరును అహ్మదాబాద్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. లీగ్ దశలో ఆర్‌సీబీ, గుజరాత్ టైటాన్స్ రెండు జట్లు సమానమైన పాయింట్లతో టేబుల్ లో టాప్-2లో నిలిచాయి. ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించడం కోసం జరగబోయే ఈ పోరులో రెండు సమ ఉజ్జీ టీమ్స్ తలపడబోతున్నాయని పాటిదార్ అభివర్ణించాడు. ఈ సీజన్ లో ఇరు జట్లు అద్భుతమైన పర్ఫార్మెన్స్ చూపించాయని చెప్పాడు. మంగళవారం జరిగే మ్యాచ్ రోజున ఏ టీమ్ అయితే తమ ప్లాన్స్ ను గ్రౌండ్ లో పక్కాగా ఇంప్లిమెంట్ చేస్తుందో, అలాగే మ్యాచ్ ప్రెజర్‌ను తట్టుకుని ప్రశాంతంగా ఒత్తిడిని అధిగమిస్తుందో ఆ జట్టునే విజయం వరిస్తుందని రజత్ పాటిదార్ ధీమా వ్యక్తం చేశాడు.

# వైభవ్ సక్సెస్ సీక్రెట్ బయట పెట్టిన జురెల్



రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటింగ్ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ భయం లేని బ్యాటింగ్ శైలిపై అతని జట్టు సహచరుడు, టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సాధారణంగా టీనేజ్ వయసులో ఉండే ఆటగాళ్లు బంతి కంటే బౌలర్ ఎవరా అని ఎక్కువగా ఆలోచిస్తారని, కానీ వైభవ్ మాత్రం తన ముందు ఎవరు బౌలింగ్ చేస్తున్నారనే విషయాన్ని అస్సలు పట్టించుకోడని జురెల్ పేర్కొన్నాడు. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ అంతటా వైభవ్ సూర్యవంశీ దిగ్గజ బౌలర్ల రికార్డులను, వారి పేరు ప్రతిష్టలను ఏమాత్రం లెక్కచేయకుండా ఆడాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, జోష్ హేజిల్‌వుడ్, కగిసో రబడ వంటి ప్రపంచ స్థాయి ఛాంపియన్ బౌలర్లను సైతం ఈ కుర్రాడు తన అద్భుతమైన హిట్టింగ్‌తో వణికించాడు. ఈ జాబితాలోకి తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా చేరాడు. బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో, మల్టిపుల్ వరల్డ్ కప్ విన్నర్ మరియు క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత తెలివైన బౌలర్లలో ఒకరైన ప్యాట్ కమిన్స్‌ను సైతం వైభవ్ సూర్యవంశీ బెంబేలెత్తించాడు. వరుస సిక్సర్లతో కమిన్స్ వ్యూహాలకు పదును లేకుండా చేశాడు. వైభవ్ ఫ్రీ-ఫ్లోయింగ్ బ్యాట్ స్వింగ్‌ను అడ్డుకోవడానికి కమిన్స్ లెగ్-స్టంప్ లైన్‌లో ఫుల్ లెంగ్త్ బంతులు వేయడానికి ప్రయత్నించాడు. అయితే, వైభవ్ క్షణాల్లో తన పొజిషన్‌ను మార్చుకుని, ఆ ఆస్ట్రేలియా దిగ్గజ బౌలర్ తలపై నుంచే బంతిని సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాత కమిన్స్ వేసిన షార్ట్ పిచ్ బంతిని థర్డ్ మ్యాన్ మీదుగా బౌండరీ అవతలకు పంపాడు. తర్వాతి బంతిగా వచ్చిన స్లోయర్ డెలివరీని కూడా అంతే సూటిగా లాంగ్ ఆన్ మీదుగా స్టేడియం వెలుపలికి బాదాడు. ఈ దెబ్బతో కేవలం మూడో ఓవర్ వచ్చేసరికే వైభవ్‌ను ఎలా అడ్డుకోవాలో తెలియక కమిన్స్ పూర్తిగా చేతులెత్తేశాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి రాజస్థాన్‌కు విజయాన్ని అందించాడు. కేవలం ఒకే ఒక్క హిట్‌తో క్రిస్ గేల్ పేరిట ఉన్న ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును అందుకునే అవకాశాన్ని తృటిలో మిస్ చేసుకున్నాడు. వైభవ్ బ్యాటింగ్‌ను చాలా దగ్గరగా గమనించిన ధ్రువ్ జురెల్, ఈ వండర్ కిడ్ గురించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను మీడియాతో పంచుకున్నాడు. "నేను వైభవ్‌లో గమనించిన అత్యుత్తమ విషయం ఏంటంటే, అతను మ్యాచ్ కోసం ఎలాంటి ముందస్తు ప్రణాళికలు వేసుకోడు. ఎందుకంటే అతను నెట్స్‌లో విపరీతంగా ప్రాక్టీస్ చేస్తాడు. తన సామర్థ్యంపై అతనికి పూర్తి నమ్మకం ఉంది. మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ అతను అదే నమ్మకంతో ఆడతాడు. తన వల్ల ఈ పని కాదు అనే చిన్న అనుమానం కూడా అతని మైండ్‌లో ఉండదు." అని జురెల్ ప్రశంసించాడు. ప్రస్తుత టోర్నీలో ఆరు హాఫ్ సెంచరీలతో తానే స్వయంగా సూపర్ ఫామ్‌లో ఉన్న జురెల్, తనకంటే చిన్నవాడైన వైభవ్ బ్యాటింగ్‌ను ప్రత్యేకంగా మార్చే మరో కోణాన్ని కూడా వివరించాడు. "మనం ఏదైనా క్రికెట్ అకాడమీకి వెళ్లినప్పుడు కోచ్‌లు సాధారణంగా ఒక మాట చెబుతారు.. 'బౌలర్‌ను చూడొద్దు, కేవలం బంతిని మాత్రమే గమనించండి' అని. కానీ 17 లేదా 18 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు మనం సహజంగానే బౌలర్ వైపు చూస్తాం. అతను అంతర్జాతీయ స్టార్, పెద్ద పేరున్న బౌలర్ అని ఒత్తిడికి లోనవుతాం. కానీ వైభవ్ మాత్రం నిజంగానే కేవలం బంతిని మాత్రమే చూస్తాడు, బౌలర్ ఎవరో అతనికి అనవసరం. 'నాకు ఏ బౌలర్ అయినా ఒకటే, ఎవరికీ నేను భయపడను' అనేదే అతని ఏకైక మంత్రం" అని ధ్రువ్ జురెల్ ముగించాడు.

# వైభవ్ సూర్యవంశీని అలా గాలికి వదిలేసాం

**రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్**

టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి ఎలాంటి సూచనలు చేయమని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. అతనికి నచ్చిన రీతిలో ఆడేలా పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 47 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్-2కు అర్హత సాధించగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నిష్క్రమించింది. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ (29 బంతుల్లో 5 ఫోర్లు, 12 సిక్సర్లతో 97) సన్‌రైజర్స్ హైదరాబాద్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై సంతోషం వ్యక్తం చేసిన రియాన్ పరాగ్.. బ్యాటింగ్‌లో ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నాడు.



'ఇదొక అద్భుతమైన మ్యాచ్. నేను ప్రతి విషయంలోనూ పర్‌ఫెక్ట్‌గా ఉండటానికి ఇష్టపడతాను. మ్యాచ్ మొత్తం పర్‌ఫెక్ట్‌గా సాగడం సాధ్యం కాదని నాకు తెలుసు. అయినప్పటికీ మేం 260 పరుగులు చేసి ఉండాల్సింది. బ్యాటింగ్ విషయంలో మేం కొంచెం మెరుగవ్వాల్సి ఉంది. ముఖ్యంగా వైభవ్ ఇచ్చిన అద్భుతమైన ఆరంభం తర్వాత ఇన్నింగ్స్‌ను ఎలా ముగించాలనే దానిపై వర్క్ చేయాలి. కానీ బౌలింగ్ విషయానికి వస్తే.. నేను నిజంగా చాలా ఇంప్రెస్ అయ్యాను. మేం ఎంతో ప్రశాంతంగా ఒత్తిడిని తట్టుకున్నాం. ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్ కొన్ని బౌండరీలు బాదడంతో వారు తొలి రెండో ఓవర్లలో చాలా పరుగులు చేశారు. కానీ ఆ తర్వాత మేం చాలా బాగా పుంజుకున్నాం. మొత్తంగా ఇదొక మంచి ప్రదర్శన. మేం వైభవ్‌కు ఎలాంటి సూచనలు ఇవ్వం. స్వేచ్ఛగా ఆడేలా అతన్ని వదిలేసాం. ఆటను ఆస్వాదించే పూర్తి స్వేచ్ఛనిచ్చాం. నేను గతంలో చెప్పినట్లు అతనికి బ్యాటింగ్ చేయడం అంటే చాలా ఇష్టం. అందుకే నెట్స్‌లో అతనికి ఎక్కువ బ్యాటింగ్ ప్రాక్టీస్ లభించేలా చూస్తాం. ఆ తర్వాత అతను మైదానంలోకి వెళ్లి తన పని తాను చేసుకుపోతాడు. నాకౌట్ తరహా పరిస్థితులు ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శనను బయటకు తీస్తాయి. కానీ ఈ మ్యాచ్‌లో ఓడితే ఈ టోర్నీలో మా ప్రయాణం ముగుస్తుందనే భయంతో ఆడలేదు. మా కుర్రాళ్లు ఈ సీజన్ మొత్తం ఫియర్‌లెస్ గేమ్ ఆడారు. గత రెండు మ్యాచ్‌ల్లో మాత్రం ప్రతీ ఒక్కరూ మరింత బాధ్యత తీసుకొని ఆడారు. జోఫ్రా ఆర్చర్, నా మధ్య సరదా ఆటపట్టింపులు సాగుతుంటాయి. అభిషేక్‌కు అతను వేసిన తొలి బంతికి నాకు దాదాపు క్యాచ్ వచ్చే అవకాశం వచ్చింది. కానీ అది వైడ్‌గా వెళ్ళింది. అప్పుడు నేను జోఫ్రా దగ్గరికి వెళ్లి.. 'జోఫ్, నువ్వు బంతిని కొంచెం స్ట్రెయిట్ (లైన్)లో వేయాలి' అని చెప్పాను. ఆ తర్వాత అతను వికెట్ తీసి, నవ్వుతూ నా దగ్గరికి వచ్చి.. 'ఇప్పుడు సరిపోతుందా.. ఇంతకంటే స్ట్రెయిట్‌గా వేయాలా?' అని అడిగాడు. నా దృష్టిలో అతను ప్రపంచ క్రికెట్‌లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ బౌలర్. అతను 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తున్నప్పుడు.. అతన్ని స్లోగా వేయమని గానీ, ఇంకేదో చేయమని గానీ మీరు చెప్పలేరు. ఒకవేళ అతనికి ఏమైనా గుర్తుచేయాల్సి వస్తే తప్ప మేం ఏమీ చెప్పం, మిగతా సమయంలో అతను తన పనిని చక్కగా పూర్తి చేస్తాడు. క్వాలిఫయర్-2 ముందుకు లభించిన రోజును పూర్తిగా విశ్రాంతి తీసుకుంటాం. తాజా మ్యాచ్‌లో మాకు అందరికి బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. అలాగే బౌలింగ్ చేసే అవకాశం కూడా దక్కింది. కాబట్టి రేపు విశ్రాంతి తీసుకుని రికవర్ అవుతాం. నేను మాత్రం ఖచ్చితంగా రికవర్ అవుతాను. ప్రాక్టీస్ చేయను. అది పూర్తయ్యాక, నెక్ట్స్ మా టార్గెట్ గుజరాత్ టైటాన్స్'అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999